ప్రజాశక్తి
శనివారం 17 ఆగష్టు 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

భోజనం వడ్డిస్తున్న మంత్రి బాలవీరాంజనేయస్వామి

అన్నా క్యాంటీన్లు రద్దు చేసి..

జగన్ పేదల పొట్టకొట్టారు

మంత్రి బాలవీరాంజనేయస్వామి

5లో

భోజనం వడ్డిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

పేదల ఆకలి తీర్చే ప్రభుత్వం..

మంత్రి గొట్టిపాటి రవికుమార్

5లో

ముందుకు సాగని ఖరీఫ్

- ఇప్పటివరకు 28.96 శాతం సాగు
- వర్షాల కోసం రైతన్న ఎదురుచూపులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఖరీఫ్ సాగు ముందుకు సాగటం లేదు. రైతన్నను ఊరించిన మబ్బులు ముఖం చాటేశాయి. ఖరీఫ్ సీజన్ ముగిసే సమయం దగ్గర పడుతున్న ఇప్పటి వరకు కేవం 23.96 శాతం సాగు జరగటం ఇందుకు నిదర్శనం. దీంతో వర్షాల కోసం అన్నదాతలకు ఎదురుచూపులు తప్పటం లేదు.

జిల్లాలో 2024 ఖరీఫ్ నిరాశాజనకంగా కనిపిస్తోంది. జిల్లావ్యాప్తంగా నిన్నమొన్నటి వరకు ఊరించిన వర్షాలు రైతన్నలకు నిరాశను మిగిల్చాయి. జోరుగా కురుస్తున్న వర్షాలు రైతన్నల మోములో ఆశలు రేకిస్తున్నాయి. ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 1,38,.877 హెక్టార్లు కాగా ఇప్పటి వరకు 39,775 హెక్టార్లలో వివిధ పంటలను రైతులు సాగు చేశారు. దీంతో సాగు కేవలం 28.64 శాతంగా నమోదైంది. వరి సాధారణ విస్తీర్ణం 14,078 హెక్టార్లు కాగా 1007 హెక్టార్లు మాత్రమే సాగైంది. సజ్జలు 7,125 హెక్టార్లు కాగా 4046 హెక్టార్లల్లో రైతులు సాగు చేస్తున్నారు. మొక్క జొన్న 2464 హెక్టార్లు కాగా 1096 హెక్టార్లు సాగైంది. కొర్రలు సాగు విస్తీర్ణం 1373 హెక్టార్లు కాగా 1852 హెక్టార్లల్లో రైతులు సాగు చేస్తున్నారు. పెసలు సాధారణ సాగు విస్తీర్ణం 1061 హెక్టార్లు కాగా ఇప్పటివరకు 200 హెక్టార్లల్లో రైతులు సాగు చేశారు. మినుములు 2530 హెక్టార్లకుగాను 250 హెక్టార్లల్లో సాగు అయింది. కంది సాధారణ సాగు విస్తీర్ణం 73,003 హెక్టార్లు కాగా 17,441 హెక్టార్లల్లో రైతులు సాగు చేస్తున్నారు. వేరుశనగ సాధారణ సాగు విస్తీర్ణం 544 హెక్టార్లు కాగా ఇప్పటివరకు 303 హెక్టార్లల్లో సాగైంది. నువ్వులు 2790 హెక్టార్లకు గాను 2829 హెక్టార్లల్లో రైతులు సాగు చేశారు. పొద్దు తిరుగుడు 161 హెక్టార్లకు కేవలం 28 హెక్టార్లలో మాత్రమే పంట సాగైంది. ఆముదం 1723 హెక్టార్లకు గానూ 472 హెక్టార్లలో రైతులు సాగు చేస్తున్నారు. పత్తి సాధారణ సాగు విస్తీర్ణం 31,563 హెక్టార్లు కాగా ఇప్పటివరకు రైతులు 8387 హెక్టార్లల్లో సాగు చేశారు. పొగాకు పంటను 950 హెక్టార్లల్లో సాగు చేశారు.

24 గంటల పాటు వైద్యసేవలు బంద్

5లో

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఉపాధి హామీపై సమన్వయంతో పనిచేయండి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

3లో

ఒంగోలు-కర్నూల్‌రోడ్డుకు

మోక్షం ఎప్పుడో.?

- జిల్లాలో రెండు ప్రాంతాలను కలిపే రోడ్డు విస్తరణపై నిర్లక్ష్యం
- చీమకుర్తి గ్రానైట్ క్వారీల వద్ద న రకయాతనగా మారిన ప్రయాణం
- ట్రాఫిక్ తక్కువగా ఉన్న రోడ్లే జాతీయ రహదారుల కింద విస్తరణ

చీమకుర్తి క్వారీల వద్ద రోడ్డు పరిస్థితి..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఒంగోలు-కర్నూలు రోడ్డు నాలుగు వరసలకు విస్తరణ ఎండమావిగానే మారింది. ఏళ్ల తరబడి ఈరోడ్డు అభివృద్ధి ప్రశ్నార్ధకంగా మారింది. జిల్లాలో రెండు ప్రాంతాలనే కాకుండా కడప కర్నూలు అనంతపురం జిల్లాలకు వెళ్లేది ఈ రోడ్డు మార్గం ద్వారానే.. ఇంతటి ప్రాధాన్యత గలిగిన ఒంగోలు-కర్నూలు రహదారి విస్తరణ పనులు ముందుకు సాగడం లేదు. ఎప్పుడో జిల్లా ఏర్పాటైన కొత్తల్లో వేసిన రోడ్డే ఇప్పటికీ ఉన్నందున రాకపోకలు పెరిగిన నేపథ్యంలో జనం తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఇంకా చెప్పాలంటే ఈ రోడ్డులో ప్రయాణం నరకయాతనగానూ.. ప్రమాదంగానూ మారింది. ఒంగోలు నుంచీ బేస్తవారిపేట వరకూ విస్తరించాలని గతంలో ఎంపీగా ఉన్న వైవి.సుబ్బారెడ్డి ఢిల్లీలో ప్రయత్నాలు చేశారు. ప్రస్తుతం ఎంపీ మాగుంట కూడా ఆయన ఎంపీగా ఉన్నప్పుడూ ఈ రోడ్డుపై దృష్టి సారించారు. అయితే దీని ప్రతిపాదనలు కూడా తయారయ్యాయి. బీవోటీ పద్ధతిలోనే ఏర్పాటు చేస్తారా? లేక నిధులు ఇచ్చి నిర్మాణం చేస్తారా? అనే దానిపై స్పష్టత లేదు. ఒంగోలు నుంచీ మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, దర్శి, వైపాలెం నియోజకవర్గాలకు ఈ రహదారి

2లో

44
వార్షికోత్సవ శుభాకాంక్షలతో
అభివృద్ధి ప్రదాతలకు అరుణకిరణం...
ప్రగతికాముకులకు ప్రభాతకిరణం....
ప్రతి అక్షరం ప్రజలపక్షం... ప్రతిపదం ప్రజాసంక్షేమం...
నినాదంతో ప్రజాశక్తి ప్రస్థానం
43 వసంతాలు పూర్తి గావించి...
44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సమయాన...
ప్రజాశక్తి సిబ్బందికి పాత్రికేయులకు
హృదయ పూర్వక శుభాకాంక్షలు..

మునగాల చంద్రశేఖర్ రెడ్డి
ప్రధానోపాధ్యాయులు
జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల
మార్కాపురం, ప్రకాశం జిల్లా

వర్షాభావం

- మొహం చాటేసిన వరుణుడు
- ఎండుతున్న పంటలు
- 'సాగర్' కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి-దర్శి

ఈ యేడాది జూన్ జూలై మాసాల్లో అప్పుడప్పుడూ కురిసిన వర్షాలకు మొక్కజొన్న, పత్తి, కంది పంటలను రైతులు సాగు చేశారు. అయితే ఆగస్టులో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే వర్షాలు కురిసినప్పటికీ కొన్ని ప్రాంతాలలో పడకపోవడంతో వేసిన పంటలు ఎండిపోతున్నాయి. ఎకరానికి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకూ పెట్టుబడులు పెట్టి దుక్కులు దున్ని విత్తనాలు తీసుకొచ్చి మెట్ట పైరులు వేసినప్పటికీ వర్షాలు సక్రమంగా పడకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. తాళ్లూరు మండలం చంద్రగిరి, ఇట్లాపురం, తాళ్లూరు, మాధవరం, రమణాలవారిపాలెం తదితర గ్రామాల్లో రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నాయి. ఈ యేడాది కృష్ణానది పరివాహక ప్రాంతంలో సమృద్ధిగా వర్షాలు పడటంతో సాగర్ నుంచి కిందకు మూడు లక్షలకు

వర్షాభావం కారణంగా ఎండుతున్న పైరు

పైగా క్యూసెక్కుల నీటిని సముద్రానికి వదిలివేశారు. దీంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. సాగరు నీటి కోసం ఆయకట్టు ప్రాంత రైతులు మెట్టపైర్లు వేసుకునేందుకు ఎదురు చూస్తున్నారు. సాగర్ నీటి కోసం ఈ ప్రాంత రైతులు నాగార్జున సాగర్ ప్రాజెక్టు దర్శి కార్యాలయం వద్ద అధికారులను కలిశారు. ఆయకట్టు ప్రాంతానికి సాగర్ నీరు వస్తున్నందున తమకు నీరు ఇవ్వాలని విన్నవించుకున్నారు. సెప్టెంబరు మొదటి వారంలో ఆయకట్టుకు నీరును విడుదల చేస్తామని అధికారులు రైతులకు చెప్పినట్లు చంద్రగిరికి చెందిన అంబటి శ్రీనివాసరెడ్డి, చంద్రగిరి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తాము ఆఫీసుల చుట్టూ తిరిగినా ఎవరూ పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకొని ఎండిపోతున్న పంటల కోసం సాగర్ నీటిని వదలాలని వారు కోరుతున్నారు. రాజానగరం మేజర్‌కు సాగర్ నీటిని విడుదల చేస్తే తమ పంటలు కాపాడుకుంటామని ఆ గ్రామాల రైతులు కోరుతున్నారు.

ఒంగోలు-కర్నూల్ రోడ్డుకు మోక్షం ఎప్పుడో.?

(మొదటిపేజీ తరువాయి)

నుంచే వెళ్లాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, అన్ని స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు, అధికారులు, అన్నివర్గాల ప్రజానీకం ఈ రహదారి ద్వారానే ఒంగోలుకు వచ్చిపోవాలి. అందరూ ఈ రోడ్డులో ఇక్కట్లు పడుతూనే ఉంటారు. రహదారి విస్తరణకు మాత్రం ఎవరూ శ్రద్ధ తీసుకోలేదు. తూర్పు, పశ్చిమ ప్రాంతాలను కలిపే ప్రధాన రహదారి కూడా ఇదే.. అయితే ఒంగోలు నుంచి పేర్నమిట్ట శివారు వరకూ నాలుగు వరుసలకు విస్తరణ చేశారు. గతంలో ఎమ్మెల్యే దామచర్ల ఇందుకు ప్రత్యేక దృష్టి సారించి ఏర్పాటు చేశారు. అక్కడ నుంచీ ముందుకు సాగలేదు. పేర్నమిట్ట శివార్ల నుంచీ పొదిలి వరకూ ప్రయాణం ఆందోళనకరంగా మారింది. బస్సులు, ఇతర వాహనాలతో పాటు గ్రానైట్ లారీలు విపరీతంగా తిరుగుతాయి. దీంతో రోడ్డు కూడా దెబ్బతిని పోయింది. చీమకుర్తి క్వారీల సమీపంలో రోడ్డు రోడ్డుగా లేదు. పెద్దపెద్ద గుంటలు పడ్డాయి. మర్రిచెట్లపాలెం, రామతీర్థం వద్ద రహదారి అధ్వానంగా మారింది. వర్షాలకు ఈ రోడ్డులోని గుంటల్లో నీళ్లు చేరితే చిన్నచిన్న కార్లు అక్కడే కూరుకుపోతున్నాయి. పైగా క్వారీల దుమ్ముకూ ప్రయాణం నరకంగానే మారింది. బస్సులు దుమ్ములో పోతుంటాయి. పెద్దపెద్ద గ్రానైట్‌రాళ్లతో వెళుతున్న లారీలు గ్రామాల్లో ప్రమాదాలను కలిగిస్తున్నాయి. గ్రానైట్ లోడుతో లారీలు వెళుతుంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుంటున్నారు. లారీలు పగలు రావడం కొంతకాలం ఆపేసినా మళ్లీ యథాతథంగా నడుస్తున్నాయి. రోడ్డు విస్తరించి బైపాసులు ఏర్పాటు చేస్తే పెద్దపెద్ద గ్రానైట్‌రాళ్ల రవాణాకూ ఇబ్బందులు ఉండవు. ఈ లారీలన్నీ ఒంగోలు పట్టణంలోకి రావడంతో ఇక్కడా ట్రాఫిక్ ఇబ్బందులు పెరిగాయి. రహదారిని విస్తరించినట్లయితే అన్ని సమస్యలూ తీరిపోతాయి. జిల్లాలో ట్రాఫిక్ అంతగా లేని రోడ్లనే జాతీయ రహదారుల కింద విస్తరణ చేస్తున్నారు. దీన్ని మాత్రం అందరూ వదిలేశారు. వైపాలెం నుంచీ మార్కాపురం మీదుగా కనిగిరి పామూరు వైపు వెళ్లే రహదారిని విస్తరించారు. సీతారామపురం నుంచీ సిఎస్ పురం, పామూరు,కందుకూరు మీదుగా శింగరాయకొండ వరకూ రోడ్డును జాతీయ రహదారుల పథకం కింద వెడల్పు చేసే పనులు సాగుతున్నాయి. విస్తరణ చేపట్టడం మంచిదే.. అయితే ఒంగోలు-కర్నూలు రోడ్డులో ఉన్నంత రాకపోకలు లేవు. ఈ రోడ్డులో సగం ట్రాఫిక్ కూడా విస్తరించే రోడ్లలో లేవు. అయితే వాటిని ఇతర జిల్లాలతో లింకు చేసి విస్తరణ పనులు చేపట్టారు. మరో రహదారి బెంగుళూరు-విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వే కూడా జిల్లా మధ్యలో గుండా పోతోంది. దీనిపైకి ఎక్కడానికి ఒకటీరెండు చోట్ల మాత్రమే ప్రవేశమార్గాలు పెడతారని చెబుతున్నారు. ఎన్ని రోడ్లు వచ్చినా జిల్లాలో ఒంగోలు-కర్నూలు రోడ్డే కీలకం. దీని విస్తరణ పనులపై ఎంపీ మాగుంటతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ ఫ్యామిలి జడ్జి వారి కోర్టు లో

FCOP No.1306/2022

Between:-
సముద్రాల ప్రణీత్ పవన్ కుమార్ ...పిటిషనర్
వర్సెస్
1. సముద్రాల వైష్ణవి @ గుర్రం వైష్ణవి
2. ప్రతాప్ కుమార్ ...రెస్పాండెంట్స్

టు
(రెస్పాండెంట్ నెం.2)
ప్రతాప్ కుమార్, తండ్రి : Not known,
వయస్సు 29 సం.లు, C/o. గుర్రం శ్రీనివాసులు,
నివాసం: ఫ్లాట్ నెం. 146, ఇంధీర కాలనీ,
2వ లైను, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 8096817710.

పై నెంబరు FCOP లో సముద్రాల ప్రణీత్ పవన్ కుమార్ పిటిష్నర్ అయి ఉన్నారు. సదరు ప్రతాప్ కుమార్ FCOP నందు రెస్పోండెంట్ నెం.2 గా యుండి యున్నారు. పిటిష్నర్ అయిన సముద్రాల ప్రణీత్ పవన్ కుమార్ సదరు ప్రతాప్ కుమార్ పై విజయవాడ ప్రిన్సిపల్ ఫ్యామిలి జడ్జి కోర్ట్ నందు విడాకుల కొరకు తన భార్య అయిన సముద్రాల వైష్ణవి @ గుర్రం వైష్ణవి పై మరియు రెస్పాండెంట్ నెం.2 అయిన ప్రతాప్ కుమార్ పై పిటిషన్ దాఖలు చేసి యున్నారు. శ్రీ కోర్ట్ వారు రెస్పాండెంట్ నెం.2 అయిన ప్రతాప్ కుమార్ గారికి నోటీసులు జారీ చేసియున్నను, సదరు నోటీసులను ఉద్దేశ పూర్వకముగా వాటిని తీసుకొనకుండా వుండుట చేత పిటిషనర్, శ్రీ కోర్ట్ వారికి పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయుటకు పిటిషన్ దాఖలు చేసుకోగా శ్రీ కోర్ట్ వారు దానికి అంగీకరించినందున రెస్పోండెంట్ నెం.2 అయిన ప్రతాప్ కుమార్ గారికి శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన ద్వారా నోటీసు ఈ FCOP దావా లో రెస్పాండెంట్ నెం.2 కు జారీ చేయడం అయినది. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ.17-09-2024న ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై తెలుపుకోవలెను. లేని యెడల మీకు పరోక్షమున తీర్మానం చేయబడునునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ: 17-09-2024

విజయవాడ
తేదీ: 16.08.2024.

ఇట్లు,
అన్నబత్తుల సుధాకర్ న్యాయవాది,
విజయవాడ
సెల్ నెం. **9949263971.**

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్ట్‌లో

F.D.I.A. 3/23
in
O.S.149/2021

Between:-
యార్లగడ్డ సామ్రాజ్యం & వగైరాలు..... పిటిషనరులు
V/s
ఒగ్గిశెట్టి విజయ కుమార్ & వగైరాలు.. రెస్పాడెంట్స్

To.
R1) ఒగ్గిశెట్టి విజయ కుమార్,
S/o భాస్కరరావు, వయసు : 34,
R/o. పర్చూరు గ్రామం & మండలం.

పై కోర్ట్ నందు పిటిషనరు షెడ్యూల్ ఆస్తిని భాగపంపిణీ నిమిత్తం, మీపై పిటిషన్ దాఖలు చేయగా, సదరు పిటిషన్ నందు మీ హాజరు నిమిత్తం వాయిదా ది.02-09-2024. కావున మీరు పై కోర్ట్ వారి యెదుట వాయిదా తేది : 02-09-2024న ఉదయం గం. 10.30ని.కు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందు మూలంగా తెలియ చేయుటమైనది.

// కోర్ట్ వారి ఉత్తర్వులు మేరకు //
వాయిదా తేదీ: 02-09-2024.
పర్చూరు
తేదీ : 14-08-2024

పోతిని సురేంద్ర
దగ్గుబాటి రాఘవయ్య చౌదరి
పిటిషనర్ తరపు అడ్వొకెట్స్, పర్చూరు.

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జ వారి కోర్ట్‌లో

O.S. 94/2024

Between:-
పొట్టి విజయలక్ష్మీ ....వాది
V/s
మువ్వల సుబ్రహ్మణ్యం .....ప్రతివాది.

To.
మువ్వల సుబ్రహ్మణ్యం, S/o ఆంజనేయులు
R/o పర్చూరు గ్రామం, పర్చూరు మండలం,
ప్రస్తుతం R/o. డోర్ నెంబర్, 5-32-11,
ప్లాట్ నెంబర్. 201, శ్రీ కామాక్షి మార్వెల్, బ్రాడిపేట్ 4/15 లైన్, గుంటూరు టౌన్, & డి.ఎం.సి.

పై కోర్ట్ నందు వాది ప్లైంట్ పరిహారం నిమిత్తం, మీ పై దావా దాఖలు చేయగా, సదరు దావా నందు మీ హాజరు నిమిత్తం వాయిదా ది.29-08-2024. కావున మీరు పై కోర్ట్ వారి యెదుట వాయిదా తేదీ.29-08-2024 న ఉదయం గం.10.30ని.కు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందుమూలంగా తెలియ చేయుట మైనది.

// కోర్ట్ వారి ఉత్తర్వులు మేరకు //
వాయిదా తేదీ : 29-08-2024.
పర్చూరు
తేదీ:09-08-2024

పోతిని సురేంద్ర
దగ్గుబాటి రాఘవయ్య చౌదరి
పిటిషనర్ తరపు అడ్వొకెట్స్, పర్చూరు.

మహారాజశ్రీ ఒంగోలు రెండవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

E.P. NO : 20/2024
IN
O.S.NO : 52/2017

బిట్వీన్
వీరిశెట్టి కృష్ణ ..డి.హెచ్.ఆర్
మరియు
1.పోలిశెట్టి మంజుల
2.పోలిశెట్టి మాధురి .... జె.డి.ఆర్స్

To
JDR1) పోలిశెట్టి మంజుల,
భర్త పొత్తూరి రత్నంబాబు, వయస్సు 46 సంవత్సరాలు హిందూ.
JDR2) పోలిశెట్టి మాధురి,
భర్త శికాకొల్లి శ్రీనివాస్,
వయస్సు 40 సంవత్సరాలు, హిందూ
పై వారి ఇద్దరి నివాసం
డోర్ నెంబర్ : 7-1-33, సాయిబాబా టెంపుల్ ఎదురులైను,హరే రామ బజార్ ,ఒంగోలు,
ప్రకాశం జిల్లా

పై నెంబర్ గల E.Pను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు E.P సమన్లు పంపిననూ చేర నందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పైనెంబరు E.P లో మీకు నోటీసు నిమిత్తం తేది 29-08-2024న వాయిదా అయిఉన్నది కావున సదరు తేదిన ఉదయం గం 10:30 కు మీరు స్వయంగా గాని లేదా వకీల్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది లేనియెడల మీ పరోక్షమునందు కేసును విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ 29-08-2024 ఇట్లు

పి.ఎస్.వి.సత్యనారాయణరెడ్డి
అంగలకుర్తి కోటేశ్వరరావు
బక్క ఝాన్సీ
DHR తరపు న్యాయవాదులు,
ఒంగోలు

INSOLVENCY NOTICE

In the court of the Principal Senior Civil Judge (Senior Division) at: Bapatla.

I. P. No. 13 of 2024

Between:
Mallela Syam Babu .. Petitioner
Versus
1. Nakka Vijaya Kumari, w/o. Nakka Anand Rao, residing Valluvaripalem, Pinniboinavaripalem Post, Bapatla, Bapatla Mandal, Bapatla District, Bapatla D.M.C.
2. Challa Sampath, S/o. Nageswara Rao, residing at Anand Nagar, Bapatla, Bapatla Mandal, Bapatla District, Bapatla D.M.C.
3. Arethoti Nageswara Rao, S/o. Atchayya, residing at Bhavapuri Nagar, Bapatla, Bapatla Mandal, Bapatla District, Bapatla D.M.C.
4. Daggumalli Noel S/o Daggumalli Johnson, R/o Anand Nagar, residing at Anand Nagar Bapatla, Bapatla Mandal, Bapatla District, Bapatla DMC.
5. SBI Cards and Payment Services Ltd., (SBI Card) DLF Infinity Towers, Tower C, 12" Floor, Block 2, Building 3, DLF Cyber City, Gurugram 122 002, Haryana, India.
6. ICICI Bank Ltd., ICICI Phone Banking Center, ICICI Bank Tower, 7th Floor, Survey No. 115/27, Plot No. 12, Nanakramguda, Seerlingamalli, Hyderabad-500 032
7. Indusind Bank Ltd, (Credit Cords Division) Post Box No: 9421, Chakala, MIDC, Andheri (E), Mumbai-400093
8. RBL Credit Cards Business, GSTIN: 06AABCT3335M2Z8, RBL Bank Ltd., Unit 306-311, 3 Floor JMD Megapolis, Sohna Road, Sector-48, Guru Gram-122 018, Haryana.
9. One Card, One HQ, Door No. 9/839/A1 to A9, South Indian Bank Building, Infopark Road, Kakkanad, Rajagiri Valley, Pin Code: 682 039
10. IDFC Bank Ltd., C/61, Bandra Kurla Complex Rd, opposite Trident Hotel, G Block BKC, Bandra Kurla Complex, Bandra East, Mumbai, Maharashtra 400051.
11. Axis Bank Ltd., Axis Bank Limited, 'Axis House, C-2, Wadia International Centre, Pandurang Budhkar Marg, Worli, Mumbai - 400 025.
12. FI Card Issued by Federal Bank, CEO Secretariat federal Bank Ltd. Federal Towers, Bank Junction, Aluva, Kerala-6831010.
13. Yes Bank, YES Bank Ltd Ground Floor, Agravanshi Plaza, Bearing No 1-8-387, Huda Lane, Begumpet, Secunderbad - 500003
14. Post Pe C/o Resilient Innovations Private Limited ("RIPL") having its registered office at 3rd Floor, Ramnath House Building 18 Community Centre, Yusuf Sarai, New Delhi 110049.
15. Slice App, C/o quadrillion Finance Pvt. Ltd., No-9 3" Floor, Ashford Park View, 8 Feet Road, Koramanagal-1A, Bengaluru, Karnataka-560034.
16. Unicard App, Indiqube, Sigma No. 3/B, Nexus, Koramanagala, 3 Block, SBI Colony, Bengaluru-560034.
17. Official Receiver, Guntur ....Respondents.

ఈ నెంబరులో పిటీషనరు రెస్పాండెంట్స్ దగ్గర అప్పులు తీసుకొని బాకీలు తీర్చలేక దెబ్బతిని యున్నారు. బాకీలు చెల్లించలేక దివాలా పిటీషను దాఖలు చేసి యున్నారు. వాయిదా ది. 21-08-2024 వ తేదీ అయి వున్నది. పిటీషనరుకు ఇంకా ఎవరైనా అప్పులు ఇచ్చిన యెడల శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గంటలకు స్వయముగా గానీ లేదా ప్లీడరు ద్వారా గాని కోర్టుకు హాజరు అయి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేని యెడల పిటీషనరు కోరిన విధముగా తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా తేదీ:21-08-2024.

ఇట్లు
పిటీషనరు తరపు
V. SATYA PRASAD,
D.H. BENJI,
ADVOCATES, BAPATLA.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో...

పొంచి ఉన్న ప్రమాదం..

- భూమిని తాకుతున్న ట్రాన్స్‌ఫార్మర్
- పట్టించుకోని అధికారులు
- భయాందోళనలో ప్రజలు, రైతులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం కారణంగా శింగరాయకొండలో జాతీయ రహదారి ప్రక్కనున్న పొలాల్లో ప్రమాదం పొంచి ఉంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కనుమళ్ల గ్రామం వద్ద నుంచి కలికివాయి గ్రామం వరకూ జాతీయ రహదారిపై ఎమర్జెన్సీ రన్‌వే ఏర్పాటు చేశారు. రన్‌వే పనుల్లో భాగంగా ట్రాన్స్‌కో అధికారులు కరెంటు లైన్లల్లో మార్పులు- చేర్పులు చేశారు. కలికివాయి గ్రామానికి ఎదురుగా రన్‌వేకు తూర్పు వైపుగల పొలాల్లో రోడ్డు వెంబడి కరెంటు లైన్ ఏర్పాటు చేశారు. ఈ లైన్‌కు సంబంధించి ఓ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఇటీవల భూ యజమానులు తమ పొలంలో మెరక తోలారు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ కోసం ఏర్పాటు చేసిన దిమ్మె పూర్తిగా మునిగిపోయింది. ఫలితంగా ట్రాన్స్‌ఫార్మర్ నేలను ఆనుకొని ఉంది. పొలాల్లో పనులు చేసుకునే రైతులు, కార్మికులు ఈ సమీపంలో నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. ట్రాన్స్‌ఫార్మర్ నేలను అనుకొని ఉండటం వల్ల వర్షాకాలంలో ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పశువులు, జీవాలు అటువైపు వెళ్లితే ప్రమాదానికి గురికాక తప్పదని వారు చెబుతున్నారు. ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలా జరిగిందని రైతులు వాపోతున్నారు. ఇష్టం వచ్చినట్లు పొలాల్లో కరెంటు లైన్లు ఏర్పాటు చేస్తే ఇలాంటి సమస్యలు వస్తాయని ముందే చెప్పినా ఎవరూ పట్టించుకోలేదని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎత్తులో పెట్టి ప్రమాదానికి నివారించాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

భూమిని ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

మృతదేహాన్ని పరిశీలిస్తున్న సిఐ

విద్యుత్ షాక్‌తో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

విద్యుత్‌షాక్‌తో ఓ వృద్ధుడు మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని దరిమడుగు ఎస్‌సిపాలెంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... దరిమడుగు ఎస్‌సి కాలనీకి చెందిన కొంగలిటి సాల్మన్ (63) సాయంత్రం వేళ తన ఇంటి ఎదురుగా ఉన్న సిమెంట్ బల్లపై కూర్చొని ఉన్నాడు. అదే సమయంలో విద్యుత్ స్తంభం నుంచి గృహాలకు విద్యుత్ సరఫరా చేసే సర్వీస్ తీగ తెగి సాల్మన్‌పై పడింది. దీంతో విద్యుత్ షాక్‌తో సాల్మన్ అక్కడికక్కడే మతి చెందాడు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. మార్కాపురం సిఐ ఆవుల వెంకటేశ్వర్లు ఘటనా స్థలానికి చేరుకొని సాల్మన్ మతదేహాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరు గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. మతుడు సాల్మన్‌కు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఇటీవల సాల్మన్ భార్య, ఓ కుమారుడు మరణించాడు. ఇప్పుడు ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న సాల్మన్ కూడా మతి చెందడం తోటి కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని అమ్మనబ్రోలు గ్రామంలో పేకాట శిబిరంపై ఎస్ఐ బ్రహ్మనాయుడు తన సిబ్బందితో శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరుగురు జూదరులను అదుపులోకి తీసుకొని వారివద్ద నుంచి రూ.9,862 నగదు, 7సెల్ ఫోన్లు, మూడు దిచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పొగాకు వేలం కేంద్రానికి చిరికూరపాడు, పంగులూరివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1105 బేళ్ల అమ్మకానికి తెచ్చారు. అందులో 1,012 బేళ్ల అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 93 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.359, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర రూ. 326.15 పైసలు పలికినట్లు వేలం నిర్వాహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు.

నివాళులర్పిస్తున్న అన్నా వెంకట రాంబాబు

జవ్వాజికి అన్నా రాంబాబు నివాళి

ప్రజాశక్తి-తర్లుపాడు

మండల పరిధిలోని కలుజువ్వలపాడు గ్రామానికి చెందిన జవ్వాజి లక్ష్మీ నారాయణ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మతి చెందారు. ఈ విషయం గురించి తెలుసుకున్న వైసిపి మార్కాపురం నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు లక్ష్మీనారాయణ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

అరుణోదయ విద్యార్థులతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

'అరుణోదయ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గిద్దలూరు

కల్వకుర్తి మండలంలో నిర్వహించిన కరాటే పోటీలలో గిద్దలూరులోని అరుణోదయ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. భూమిక చందాన గోల్డ్ , తేజ సిల్వర్ , కాంస్య పతకం సాధించినట్లు కరాటే మాస్టర్ భూతరాజు శ్రీనివాసులు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శుక్రవారం అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించడానికి కషి చేస్తున్న అరుణోదయ స్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్‌ను అభినందించారు.

సామూహిక వ్రతాలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు : శ్రావణ శుక్రవారం సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఉప్పుగుండూరులోని అంకమ్మ మహాలక్ష్మమ్మ దేశస్థానంలో 108 మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట నాగేశ్వరశర్మ, కమిటీ సభ్యులు సీతారామయ్య ,నాగేశ్వరరావు, వీరబ్రహ్మాచారి, ఎస్ సత్యనారాయణ, నాగేశ్వరరావు ఆంజనేయులు పాల్గొన్నారు అదేవిధంగా మండల పరిధిలోని మద్దిరాలపాడు గ్రామంలో ప్రసన్నాంజనేయ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు

గాజులతో అమ్మవారు అలంకరణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శ్రావణ మాసం సందర్భంగా శింగరాయకొండ రైల్వేరోడ్డు వద్ద నున్న శ్రీచెట్టు మహాలక్ష్మమ్మ అమ్మవారిని 25,116 రంగు, రంగుల గాజులతో శుక్రవారం ప్రత్యేకంగా అలంకరించారు. చుట్టు ప్రక్కల మహిళలు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారి దర్శించుకొని వడి బియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మహాలక్ష్మమ్మ అమ్మవారు

చెత్తతో చిన్నారుల ఇక్కట్లు

ప్రజాశక్తి - యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలం పాత గొల్లవిడిపి ఎస్‌సి పాలెంలోని అంగన్‌వాడీ కేంద్రం పక్కన ఏడాది నుంచి చెత్త పేరుకుపోయింది. ఆ చెత్తను తొలగించాలని పంచాయతీ సెక్రెటరీకి అనేక సార్లు విన్నవించుకున్నా అదిగో ఇదిగో అంటూ కాలం వెళ్లబుచ్చుతున్నట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి ప్రతిరోజూ 30 నుంచి 40 మంది పిల్లలు వస్తుంటారని వారు తెలిపారు. మధ్యాహ్నం భోజన సమయంలో చెత్త నుంచి వచ్చే దుర్వాసనతో పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. చెత్త నుంచి వచ్చే దుర్వాసన ద్వారా పిల్లలకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అంగన్‌వాడీ కేంద్రం సమీపంలో పేరుకు పోయిన చెత్తను తొలగించాలని వారు కోరుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రం సమీపంలో పేరుకు పోయిన చెత్త

విగ్రహ ప్రతిష్టలో మంత్రి స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండల పరిధిలోని కనుమళ్ల గ్రామాల్లో అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ, సచివాలయ, వాలంటీర్ల వయోవృద్ధుల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బైరపనేని మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న మంత్రి స్వామి

బస్టాండ్ ఆవరణలో పందుల సంచారం

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్ : ఆర్‌టిసి డ్రైవర్లు, కండక్టర్లు విశ్రాంతి కోసం, భోజనం చేసేందుకు ఏర్పాటు గిద్దలూరు ఆర్‌టిసి బస్టాండులో ఓ గది నిర్మించారు. ఆ గది ఆవరణం పందులకు నివాస కేంద్రంగా మారింది. స్టాండులోని విచారణ కేంద్రం వద్ద కండక్టర్లు డ్రైవర్లకు భోజనం చేయటానికి ఈ గది ఏర్పాటు చేశారు. ఆ గదికి తూర్పు వైపు గోడ గతంలో కురిసిన వర్షాలకు కూలిపోయింది. కూలిన గోడను తిరిగి ఏర్పాటు చేయలేదు. దీంతో గది పక్క ప్రాంతము అపరిశుభ్రంగా మాని పందులకు నిలయంగా మారింది. డ్యూటీలో ఉన్న డ్రైవర్లు కండక్టర్లు భోజనం చేసే చోట పందులు సంచరించడం చూసి బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు ముక్కున వేలేసుకుంటున్నారు. పందుల సంచారం కారణంగా వచ్చే దుర్వాసనతో ప్రయాణికులు ముక్కులు మూసుకోవాల్సి వస్తుంది. ఆర్‌టిసి ఉన్నతాధికారులు స్పందించి కండక్టర్లు, డ్రైవర్లు భోజనం చేయటానికి పరిశుభ్రమైన గదిని ఏర్పాటు చేసి, పందులు సంచరించకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఎస్ఐ వినోద్‌బాబు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - పంగులూరు

రేణింగవరం ఎస్ఐగా బి వినోద్ బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన కెకె తిరుపతిరావు బదిలీపై నిజాంపట్నం వెళ్లారు. ఆయన స్థానంలో బి వినోద్ బాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వినోద్ బాబు మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. ప్రజలు తనకు సహకారం అందించాలన్నారు. అల్లర్లు, గొడవలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఎస్ఐ వినోద్ బాబు

ఎస్ఐ వేంకటేశ్వర్లును సత్కరిస్తున్న ఐక్యవేదిక

ఎస్ఐకి ఘన సత్కారం

ప్రజాశక్తి - వేటపాలెం

నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన మీసాల వెంకటేశ్వర్లను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఐక్య వేదిక ప్రతినిధులు స్థానిక స్టేషన్లోని ఎస్ఐ చాంబర్లో షాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు మాట్లాడుతూ వెంకటేశ్వర్లు గతంలో కొరిశపాడు, అద్దంకి, చీరాల వన్ టౌన్ స్టేషన్లో పనిచేసి ప్రజల మన్ననలు పొందారని అన్నారు. గతంలో మాదిరిగానే వేటపాలెంలో కూడా మంచి పేరు తెచ్చుకుంటారని అన్నారు. మంచి అధికారులను ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని అన్నారు. కార్యక్రమంలో జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, విస్తర్ల వెంకట సుబ్బారావు, కొణిదెల విజయ్ కుమార్, జగన్నాథం యోహాన్ పాల్గొన్నారు.

జెవివి ఆన్‌లైన్ పత్రిక ఆవిష్కరిస్తున్న డాక్టర్ సుబ్బారావు

జనవిజ్ఞానం ఆన్లైన్ పత్రికతో ప్రయోజనం

ప్రజాశక్తి - చీరాల

జన విజ్ఞానం ఆన్లైన్ పత్రికతో సమాజానికి ఎంతో ప్రయోజనం చేకూరు తుందని, ప్రజలు చదివి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి కృషిచేయాలని డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు అన్నారు. స్థానిక కెజిఎం బాలికోన్నత పాఠశాల ఆవరణంలో జన విజ్ఞానం పత్రికను ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. శాస్త్రీయ అభివృద్ధిపై రష్యా విప్లవం తర్వాత సైన్స్ ఏ విధంగా అభివృద్ధి చెందిందనే విషయాలు, అనేక వ్యాసాలు, శాస్త్రవేత్తల కృషి, పారిశ్రామిక అభివృద్ధి వంటి విషయాలు ఆన్లైన్ పత్రికలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. సమాజంలో ఆడపిల్ల ప్రాధాన్యత వివరించారు. విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఎలాంటి ప్రణాళిక చేయాలని, సామాన్యులకు వైద్యం అందుబాటులోకి రావడానికి, మూఢనమ్మకాల వ్యతిరేక చట్టం తీసుకురావాలనే శాస్త్రీయ అంశాలపైన జన విజ్ఞానం పత్రికలో వివరమైన కథనాలు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, పాఠశాల హెచ్ఎం కృష్ణమోహన్, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి తంగా శ్రీను, కోశాధికారి బిరుదు పిచ్చియ్య, కృష్ణమూర్తి, కుర్ర శ్రీను, గుమ్మ శ్రీను, యుటిఎఫ్ నాయకులు పాలేటి సురేష్, గవిని నాగేశ్వరరావు, డి నారపరెడ్డి, హేమంతు, అంకిరెడ్డి, కుర్రా శ్రీను పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్లు

- క్యాంటీన్ల నిర్వహణకు దాతలు సహకరించాలి
- రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్

అన్న క్యాంటిన్‌లో వడ్డిస్తున్న మంత్రి సత్యప్రసాద్

బాపట్లలో క్యాంటిన్ ప్రారంభిస్తున్న ఎంపి, ఎంఎల్ఎ, కలెక్టర్

ప్రజాశక్తి - రేపల్లె

అన్నా క్యాంటీన్లను పున ప్రారంభించడం శుభ పరిణామమని మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. పట్టణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మున్సిపల్ పార్కు వద్ద ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను శుక్రవారం పున ప్రారంభించారు. మంత్రి స్వయంగా ప్రజలకు భోజనాలు వడ్డించారు. ప్రజలతో మమేకమై క్యాంటిన్లో భోజనం చేశారు. భోజనానికి వచ్చిన ప్రతి ఒక్కరికి తన సొంత ఖర్చుతో ఉచితంగా భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో 100 అన్న క్యాంటీన్లను పున ప్రారంభించడం శుభ పరిణామమని అన్నారు. గత ప్రభుత్వం పేదల పొట్ట కొట్టే విధంగా అన్న క్యాంటీన్లను మూసి వేసిందని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కక్ష పూరితంగా వ్యవహరించి పేదల కడుపు కొట్టారని ఆరోపించారు. తాము ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అధికారం చేపట్టిన వెంటనే ఐదు అద్భుత పథకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతకాలు చేశారని గుర్తు చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వాలు మారిన అన్నా క్యాంటీన్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వతహాగా పేదలకు భోజనం అందించే విధంగా అన్న క్యాంటీన్లను తీర్చిదిద్దుతున్నట్టు చెప్పారు. దాతల సహకారంతో అన్నా క్యాంటీన్లను మరింత అభివృద్ధి చేసే విధంగా ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి శుభకార్యాలు, వేడుకలు చేసుకునేవారు పేదలకు పట్టెడు అన్నం పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. పేదలు ఎవరు ఆకలితో ఉండకూడదనే ఆశయంతో కూటమి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను పున ప్రారంభించిందని తెలిపారు. ఈ సందర్భంగా టీడిపి నాయకులు సురేష్ రూ.25వేల ఆర్థిక సాయం అన్న క్యాంటీన్‌కు అందజేశారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని వివరించారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర అభివృద్ధితో పాటు, పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ హేలా షారోన్, తహశీల్దారు శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ శేషాద్రి పాల్గొన్నారు.

రేపల్లె : కాయకష్టం చేసుకుని జీవించే బడుగులకు పట్టెడు అన్నం పెట్టి ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ అన్నారు. పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మున్సిపల్ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ పున ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 2014 -19లో పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. పేదలకు కడుపు నింపేందుకు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను 2019లో అధికారంలోకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నా క్యాంటీన్లను మూసివేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా అన్న క్యాంటీన్లను రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పున ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. అన్నా క్యాంటీన్ లో లభించే నాణ్యమైన భోజనం కోసం ఎంతో మంది పేదలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. పేదలకు, పెత్తందారులకు మధ్య జరిగే యుద్ధమని ఎన్నికల సమయంలో వ్యాఖ్యానించిన జగన్ పేదల కడుపు కొట్టే విధంగా అన్నా క్యాంటీన్లు మూసి వేయించడం సిగ్గుచేటు అన్నారు. జగన్మోహన్ రెడ్డి పేదల కడుపు కొట్టిన పెత్తందారని అన్నారు. భవిష్యత్తులోనూ అన్నా క్యాంటిన్లు కొనసాగే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

బాపట్ల : పట్టణంలోని సూర్యలంక రోడ్డులో అన్న క్యాంటీన్‌ను కలెక్టర్ జె వెంకట మురళి, ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్, శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు శుక్రవారం ప్రారంభించారు. పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని అన్నారు. పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాంటిన్‌ను నిర్వహించేందుకు దాతల భాగస్వామ్యం ప్రోత్సహించడం మంచిదని అన్నారు. కార్యక్రమంలో జెసి సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, జనసేన ఇన్‌ఛార్జి నామన శివన్నారాయణ, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చీరాల : పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్లు ప్రారంభించినట్లు ఎంఎల్‌ఎ ఎంఎం కొండయ్య అన్నారు. అన్నా క్యాంటీన్‌ను ఎంపీ తెన్నీటి కృష్ణప్రసాద్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో ప్రజలతో కలసి అల్పాహారం తీసుకున్నారు. పట్టణంలో తొలివిడత క్యాంటిన్ ఏర్పాటు చేయడంతో పేదలకు ప్రయోజనం చేరు తుందని అన్నారు. పెళ్లిరోజు, పుట్టిన రోజు, ఇతర వేడుకల కు సంబంధించి దాతలు ఎవరైనా సరే అన్నా క్యాంటీన్లో విరాళాలు అందజేయాలని కోరారు. తొలిరోజు చీరాల అన్నా క్యాంటీన్‌కు రూ.5లక్షలు విరాళా లు వచ్చాయని అన్నారు. పేదల ఆకలి తీర్చుతున్న అన్నా క్యాంటీన్లపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితులు లేవన్నారు. అనంతరం అన్నా క్యాంటీన్ ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తెలుగు దేశం అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, కమిషనర్ చక్రవర్తి, కౌన్సిలర్ సూరగాని లక్ష్మి, పోతూరి సుబ్బయ్య (ఉల్లిపాయల), సల్లూరి సత్యానందం, యానాదిరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన అధ్యక్షులు రాసంశెట్టి మహేష్

క్యాంటిన్ ప్రారంభిస్తున్న ఎంపి కృష్ణ ప్రసాద్, ఎంఎల్ఎ కొండయ్య

ఎయిడ్స్‌పై అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

హెచ్ఐవి, ఎయిడ్స్‌ను సమూలంగా నిర్మూలించే ఏకైక లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కృషి చేయాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని పేర్కొన్నారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్, మార్టూరు హెల్ప్ టిఐ సిబ్బంది ఓఆర్‌డబ్ల్యు దుర్గ, పిఈలు రూతు, సల్మా, ప్రమీల మంత్రిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ, నిర్మూల మండలి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్మూలనకై ప్రజను చైతన్యం చేసేందుకు 8వారాలు పాటు రూపొందించిన 'మీకు తెలుసా' ఐఇసి క్యాంపెయిన్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. కళాశాలలు, మహిళా సంఘాల గ్రూపులు, వైద్య ఆరోగ్య సిబ్బందికి, వివిధ ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకొని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విచ్చలవిడి శృంగారం వల్ల కలిగే నష్టాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు తెలియజేసి రానున్న రోజుల్లో హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్మూలించే విధంగా చైతన్యం చేస్తామని టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ తెలిపారు.

మార్టూరు రూరల్ : హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులను చైతన్య పరుస్తూ వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంలో విశేష కృషి చేస్తున్న హెల్ప్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ ఆధ్వర్యంలో హెల్ప్ టిఐ సిబ్బంది ఓఆర్‌డబ్ల్యు దుర్గ ఆధ్వర్యంలో మంత్రిని కలిసి సంస్థ అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిని సమూలంగా నిర్మూలించే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం తరపున కావలసిన సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో హెల్ప్ సిబ్బంది రూతు, సల్మా, ప్రమీల పాల్గొన్నారు.

హీరో నిఖిల్‌ను అభినందిస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

హీరో నిఖిల్‌కు కొండయ్య అభినందన

ప్రజాశక్తి - చీరాల

కేంద్రప్రభుత్వం ప్రకటించిన 70వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో కార్తికేయ2 జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా అవార్డు పొందడంతో ఆ చిత్రంలో హీరోగా నటించిన నిఖిల్‌కు తన మామ, శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య, బావ మద్దులూరి గౌరీ అమర్నాథ్, మద్దులూరి మహేంద్ర నాథ్, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందేలా నటించాలని కోరారు.

24 గంటల పాటు వైద్యసేవలు బంద్

- అత్యవసర సేవలకు మినహాయింపు - ఐఎంఏ నిర్ణయం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ జిల్లాలో ఈనెల 17 ఉదయం 6 గంటల నుండి 18వ తేదీ ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు వైద్యసేవలు బంద్ చేస్తున్నట్లు ఐఎంఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ శ్రావణి తెలిపారు. స్థానిక ఐఎంఏ హాలులో అత్యవసర సమావేశం శుక్రవారం జరిగింది. ఐఎంఏ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈ నిర్ణయం తీసుకోవటంతో ప్రజలు సహకరించాలని కోరారు. హత్యకు గురైన కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని, దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఆ శిక్షలను చూసి వైద్యవృత్తిపై, వైద్యులపై జరుగుతున్న దాష్టీకాలు ఆగాలని, రౌడీ మూకలు భయపడే విధంగా పటిష్టమైన చట్టాలు రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే తమ నిరసనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రజలు అర్థం చేసుకొని డాక్టర్లకు న్యాయం జరిగేలా సహకరించాలని కోరారు. సమావేశంలో డాక్టర్ శ్రీదేవి, రాష్ట్ర నాయకులు డాక్టర్ రావి పాటి జయశేఖర్, డాక్టర్ మన్నే వీరయ్యచౌదరి, డాక్టర్ జాలాది మణిబాబు పాల్గొన్నారు.

మూతి జబ్బుల నివారణకు చర్యలు తీసుకోవాలి

గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మూతి జబ్బుల నివారణకు చర్యలు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, నట్టల నివారణ మందులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సరఫరా చేయాలని ఏపీ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ప్రకాశం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక రెడ్డి మహిళా జూనియర్ కాలేజీ ఆవరణలో నాయకులు బొమ్మనబోయిన శివయ్య అధ్యక్షతన జిల్లాస్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వర్షాలు సీజన్ ప్రారంభమైనందున గొర్రెలకు మూతి జబ్బులు వచ్చి మత్యువాత పడుతున్నాయని అన్నారు. మార్కాపురం మండల పరిధిలోని ఇడుపూరు గ్రామంలో నక్క గాలయ్య అనే రైతుకు చెందిన మూడు గొర్రెలు ఈ మధ్యకాలంలో చనిపోవడం జరిగిందని

మాట్లాడుతున్న తిరుపతిరావు

చెప్పారు. ఈ వ్యాధి నివారణ కోసం పశు వైద్యశాలల్లో ప్రాథమిక మందులు కూడా అందుబాటులో ఉండడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీని నివారణ కోసం నిధులు కేటాయించి.. పశువైద్యశాలలో మందులు సరఫరా చేసి జీవాలను కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ గౌరవాధ్యక్షులు గుమ్మ బాలనాగయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొండరాజు జయరాం, నక్క గంగరాజు, బొడ్డు రామరాజు, కండే బాలకష్ణ, కె.పెద్దిరాజు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి 'చంద్రయ్య'

వందేళ్ల జయంతి కార్యక్రమంలో వక్తలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మాట్లాడుతున్న చంద్రయ్య కుమారుడు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రదీప్‌చంద్ర

తన ఉద్యోగ జీవితంలో పేదల అభ్యున్నతికి పాటు పడి, పేదల పక్షపాతిగా కలెక్టర్ చంద్రయ్య పేరు సంపాదించుకున్నారని పలువురు వక్తలు కొనియాడారు. కలెక్టర్ కత్తి చంద్రయ్య 100 ఏళ్ల జయంతి వేడుకలు శుక్రవారం స్థానిక ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని నాగులుప్పల పాడు మండలం పోతవరం గ్రామంలో జన్మించిన చంద్రయ్య ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే ఎంతో ప్రతిభను ప్రదర్శించేవారని గుర్తు చేసుకున్నారు. ఆయన ప్రతిభను గుర్తించిన ఉపాధ్యాయులు ఆయనను ఉన్నత చదువులు చదవమని ప్రోత్సహించేవారని వివరించారు. ఎంతో కష్టపడి చదివిన చంద్రయ్య కలెక్టర్ అయ్యాక ప్రకాశం, గుంటూరు, హైదరాబాద్ ప్రాంతాలలో పనిచేశారని, ప్రభుత్వాలలో ఎన్నో ఉన్నత బాధ్యతలు నిర్వర్తించారని చెప్పారు. ప్రకాశం జిల్లా మొట్టమొదటి కలెక్టర్‌గా పనిచేసిన ఆయన జిల్లాలో ఎంతో మంది పేదలకు భూమి పంచి పెట్టారని, ఆయనను పట్టాల చంద్రయ్యగా ఆనాడు పేదలు పిలుచుకునేవారని గుర్తు చేశారు. కలెక్టర్‌గా పనిచేసిన ప్రతిచోట పేదల బాగు కోసం ఆయన పరితపించేవాడని వక్తలు ఉద్ఘాటించారు. కలెక్టర్‌గా అన్ని వర్గాల వారికి అందించిన సేవలు ఆయనకు ప్రజల కలెక్టర్ అనే చిరస్థాయి కీర్తిని సంపాదించిపెట్టాయని చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ చంద్రయ్య కుమారుడు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రదీప్ చంద్ర, కర్నాటక రాష్ట్ర రిటైర్డ్ ఛీప్ సెక్రటరీ కే రత్నప్రభ, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు ఏ విద్యాసాగర్, కే ప్రవీణ్‌కుమార్, డాక్టర్ కె ప్రఫుల్ల చంద్ర, బాపట్ల ఎంపీ టి కృష్ణ ప్రసాద్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, మాజీ ఎమ్మెల్యే కరణం బలరాం కృష్ణమూర్తి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు.

18న జెవివి జిల్లా వార్షిక సభలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జనవిజ్ఞానవేదిక జిల్లా 18వ వార్షిక సభలు ఈనెల 18న మార్కాపురంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జరగనున్నట్లు జెవివి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండ్లా శ్రీనివాసులు, సిహెచ్ జయప్రకాష్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మహాసభలలో ప్రారంభోపన్యాసకులుగా మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. 'సమాజ అభివృద్ధిలో సైన్సు పాత్ర' అనే అంశం మీద గేయానంద్ ప్రసంగిస్తారని తెలిపారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు వార్షిక సభల డైరెక్షన్ మీద మాట్లాడతారని తెలిపారు. భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకునేందుకు ఈ సభలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

30వ రోజుకు చేరిన డొక్కా సీతమ్మ అన్నదానం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

స్థానిక లాయర్‌పేటలోని డొక్కా సీతమ్మ సర్కిల్‌లో జనసేన పార్టీ ప్రచార కమిటి జిల్లా కో-ఆర్డినేటర్ జడా బాలనాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ నిత్య ఉచిత అన్నదాన కార్యక్రమం శుక్రవారానికి 30వ రోజుకు చేరింది. శుక్రవారం నాటి అన్నదాన కార్యక్రమానికి ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ అఫైర్స్ కమిటి చైర్మన్ సోమిశెట్టి సుబ్బారావు గుప్తా, టిడిపి నాయకురాలు చెరుకూరి ఆదిలక్ష్మి, బిజెపి జిల్లా నాయకులు శివాజీ యాదవ్ హాజరయ్యారు. పేదలకు వారి చేతులుమీదుగా అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా సుబ్బారావు గుప్తా మాట్లాడుతూ గత 30 రోజులుగా నిర్విరామంగా పేదలకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. డొక్కా సీతమ్మ పేరు మీద జడా బాలనాగేంద్ర యాదవ్ చేస్తున్న మంచి కార్యక్రమానికి అందరూ చేయూత నివ్వాల్సిన అవసరం ఉందన్నారు. జడా బాల నాగేంద్ర యాదవ్ మాట్లాడుతూ గత నెల రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి సహకరించిన వారికి, చేయూతనిచ్చిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక మారుతీనగర్ రెండో లైన్‌లోని ఉమా మనోవికాస కేంద్రంలో మానసిక వికలాంగులకు పండ్లు, స్వీట్లు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రరాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ జనరల్ సెక్రటరీ టంగా సాంబశిరావు మాట్లాడారు. కార్యక్రమంలో ఉమ మనో వికాస కేంద్రం ప్రిన్సిపాల్ ఎం.ఈశ్వరరావు, ఏపీ సీపీడీసీఎల్ నాయకులు కె.ప్రతాప్, ఎస్.రమేష్, ఈ. రమణమ్మ, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

వర్గీకరణపై సుప్రీంతీర్పును వ్యతిరేకిస్తున్నా..

కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రాలు ఎస్‌సి వర్గీకరణ చేసుకోవాలని సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు సమర్థనీయం కాదని, ఆ తీర్పును వ్యతిరేకిస్తున్నట్లు కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ తెలిపారు. స్థానిక ఎంసిఏ భవన్‌లో శుక్రవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితుల విభజనకు పోయినా, విదేశీ కుట్రలకు లొంగినా బంగ్లాదేశ్‌లో పరిస్థితులు దేశంలో వస్తాయని హెచ్చరించారు. 30 ఏళ్ల క్రితం కారంచేడులో 6 మంది దళితులు చనిపోయారని, తప్పు చేసిన వాళ్లకు, నిందితులకు శిక్ష పడలేదని, కోర్టుల ద్వారా నిందితులు తప్పించుకున్నారన్నారు. చుండూరులో 1991లో 8 మంది దళితులు చంపబడ్డారని, ఈ కేసులో కూడా నిందితులు కోర్టులతో తప్పించుకున్నారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో 34 మంది జడ్జిలు ఉంటే 20 మంది పెత్తందారీ కులాలకు చెందినవారు ఉన్నారన్నారు. సమావేశంలో పిసిసి రాష్ట్ర నాయకులు శ్రీపతి ప్రకాశం, విజేంద్ర బహుజన్, మన్నం ప్రసన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చే ప్రభుత్వం..

- ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తాం..
- మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-అద్దంకి

అతి తక్కువ ధరకే పేదల ఆకలి తీర్చే ప్రభుత్వం తమదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎన్ఎస్‌పి కాలనీ సమీపంలో అన్నా క్యాంటీన్‌ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం అన్నా క్యాంటీన్లు ఓపెన్ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చి 65 రోజులు దాటిందని, ప్రతి నెలలో ఏదో ఒక మంచి కార్యక్రమం తీసుకోవడం జరిగిందని పేరొకన్నారు. మొదటి నెలలో పింఛన్‌ను పెంచామని, తర్వాత ప్రజలను భయభ్రాంతులను చేసే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని చెప్పారు. చాలా పెద్దఎత్తున విద్యుత్ సంస్కరణలు తీసుకోవడం జరుగుతుందన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యుత్ ఉత్పత్తిని పెంచాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారన్నారు. రాబోయే రోజులలో ఇచ్చిన హామీలను ఒకదాని తరువాత మరొకటి పూర్తి చేసుకుంటూ వెళతామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలపై 300 కిలోవాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి చేసి ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంలో మూడు కిలోవాట్స్ వరకు సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఉచిత విద్యుత్తు కనెక్షన్లు 46 వేలు ఇచ్చినట్లు తెలిపారు. గ్రామాల్లో త్రీ పేజ్ విద్యుత్తు ఇవ్వాలని, వ్యవసాయానికి సపరేట్ ఫీడర్లు ఏర్పాటు చేసి 9గంటలు ఇవ్వడానికి కషి చేస్తామన్నారు.

అన్నా క్యాంటీన్లు రద్దు చేసి..

జగన్ పేదల పొట్టకొట్టారు..

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయస్వామి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ.5కే పేదల ఆకలి తీర్చుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గత ప్రభుత్వంలో జగన్ అన్నా క్యాంటీన్లు రద్దు చేసి.. పేదల పొట్టకొట్టారని చెప్పారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఏర్పాటుచేసిన నాలుగు అన్న క్యాంటీన్లను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బిఎన్ విజయకుమార్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు పట్టెడు అన్నం పెట్టగలిగిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్రం అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నా క్యాంటీన్లను ప్రారంభించారని తెలిపారు. ఎన్డీఏ కూటమి మ్యానిఫెస్టోలో చెప్పిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను ప్రారంభించామని తెలిపారు. ఈ నెలలోనే మిగిలిన అన్నీ క్యాంటీన్లను ప్రారంభిస్తామని తెలిపారు. జిల్లాలో ఒంగోలులో నాలుగు, చీమకుర్తిలో ఒక క్యాంటీన్ అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆకలితో అలమటించకూడదన్నదే చంద్రబాబునాయుడి తపన అని వివరించారు. భవన నిర్మాణ కార్మికులకు, రోజువారి కూలీలకు, వివిధ పనుల నిమిత్తం పట్టణాలకు వచ్చేవారికి ఈ క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. రూ.15కే మూడు పూటల నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని చెప్పారు. వైసిపి ఎమ్మెల్యేలు అన్నా క్యాంటీన్లలో భోజనం చేసే వారిని బిచ్చగాళ్లతో పోల్చడం సిగ్గుచేటన్నారు. జగన్‌లాగా తాము ప్రజలను మోసం చేయమని, ఇచ్చిన అన్నీ హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కమిషనర్ ఎం జస్వంతరావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు రియాజ్, బిజెపి నాయకులు యోగయ్య, టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొటారి నాగేశ్వరరావు, బండారు మదన్, కార్పొరేటర్ దాచర్ల రమణయ్య, నగరపాలక సంస్థ డిఈఈ పద్మజా, తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ భూమిలో అక్రమ కట్టడం కూల్చివేత

ప్రజాశక్తి-మార్కాపురం

కూల్చివేసిన అక్రమ కట్టడం

మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారి-565 ఆనుకుని సర్వే నెంబరు 206/బిలో 3.25 ఎకరాల భూమిని ఓ వ్యక్తి ఆక్రమించి కట్టడాలు చేపట్టారు. ఈ వివాదం కోర్టులో ఉంది. ఇంతలో గుర్తు తెలియని వ్యక్తు ఆక్రమిత భూమిలో కట్టడాలను రాత్రికి రాత్రే నేలమట్టం చేశారు. ఎవరు కూల్చివేశారనేది చర్చ జరుగుతోంది. మున్సిపల్ అధికారులు ఇటీవల అక్రమ కట్టడాలపై నోటీసులు ఇచ్చారు. అందులో భాగంగా కూల్చివేశారా అని టిపిఒ శ్రీనివాస్‌ను వివరణ కోరగా ఆ కూల్చివేత తమకు తెలియదని సమాధానం చెప్పారు. దేవాదాయ శాఖ అధికారులు కూడా కూల్చివేత విషయం తెలియదని చెప్పడం జరిగింది.

హాస్పిటల్ ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

హాస్పిటల్‌ను ప్రారంభించిన గొట్టిపాటి

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని గీతా మందిరం రోడ్డులో 'ది షిఫా స్పెషాలిటీ హాస్పిటల్‌'ను డాక్టర్ పి జైనభతో కలిసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పేదలను దృష్టిలో ఉంచుకుని తక్కువ ధరలకే చికిత్స అందించాలని కోరారు. అద్దంకి చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న గుర్రం మురళీమోహన్

సిపిఎస్ ఉద్యోగులపై కేసులు ఎత్తివేయాలి

ప్రజాశక్తి - బట్టిప్రోలు

గత ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ రెవెన్యూ, స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ను రేపల్లెలో కలిసి సిపిఎస్ జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ వినతి పత్రం శుక్రవారం అందజేశారు. గత ప్రభుత్వంలో సిపిఎస్‌ను వారంలో రద్దు చేస్తానని చెప్పిన హామీని నిలబెట్టుకోవాలని అడిగితే పట్టించుకోక పోవడంతో ఉద్యమానికి పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. ఆ సమయంలో ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తూ సిపిఎస్ ఉద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివే యాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి అసెంబ్లీలో రద్దు చేస్తామని ప్రకటించినట్లు తెలిపారు. త్వరలోనే గత ప్రభుత్వం ఉద్యోగులపై అక్ర మంగా పెట్టిన కేసులన్నీ రద్దు చేస్తామని హామీనిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో

సమావేశంలో మాట్లాడుతున్న స్పెషలాఫీసర్ వై పిచ్చిరెడ్డి

సిపిఎస్ ఉద్యోగులు కె పున్నారావు, జి గోకర్ణ ప్రసాద్, టి శ్రీనివాసరావు, సిహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వంద రోజుల్లో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

ప్రజాశక్తి - కొల్లూరు

నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్, డిఆర్డిఎ పీడి వై పిచ్చిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఐ సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను వంద రోజుల్లో పూర్తి చేయాలని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉంటే డ్వాక్రా సంఘాల్లో సభ్యులుగా ఉన్నవారికి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించుకుని ఇళ్లను పూర్తి చేయాలని అన్నారు.

ప్రజలు తిరస్కరించినా 'జగన్' తీరులో మార్పు రాలేదు

ఎంఎల్ఎ ఆనందబాబు

ప్రజాశక్తి - వేమూరు

ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించి ఘోరంగా ఓడించినప్పటికీ జగన్ తీరులో మార్పు లేదని మాజీ మంత్రి, ఎంఎల్ఎ నక్కా ఆనందబాబు ఆరోపించారు. తెలుగుదేశం జాతీయ కార్యాలయంలో శుక్రారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ నాయకుల తీరులో మార్పు రాకపోగా ఇప్పటికీ ఫేక్ రాజకీయాలనే నమ్ముకొని పనిచేస్తున్నారని ఎదవా చేశారు. ఏ నాయకుడైనా ఓటమి తరువాత తనలో మార్పు తెచ్చుకొని బుద్ధిగా మసలు కుంటారని అన్నారు. ప్రజల కోసం పని చేయడానికి కాస్త కూడా ఆలోచన చేయడం లేదన్నారు. జగన్ ఫేక్ సిద్ధాంతంగా పెట్టుకున్నారని ఆరోపించారు. వైసీపీ నాయకులు గత వారం రోజుల నుంచి అద్భుతమైన నటనలు చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల నుంచి విజయవాడలో నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం గురించి గుండెలు బాదుకుంటున్నారని అన్నారు. విగ్రహం పగుల గొట్టారని, విగ్రహం మాయమైందని, అంబేద్కర్ పేరు తీసేశారనే ఫేక్ ప్రచారాలు మానాలని హితవు పలికారు. బిఆర్ అంబేద్కర్ కుల, మత రాజకీయాలకు అతీతంగా వ్యవహరించే వ్యక్తని, ఆయన పేరును రాజకీయానికి వాడుకుంటున్నారని ఆరోపించారు. అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ రంగు

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఆనందబాబు

లేసినప్పుడు వైసీపీ నాయకులు ఏమయ్యా రని? ప్రశ్నించారు. అమలాపురం, పిఠాపురం, అనంతపురంలో అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసం చేసినప్పుడు వైసీపీ నాయకులు ఏమయ్యారని? అన్నారు. వైసీపీ నేతలు అంబేద్కర్‌కు వారసులైనట్లు మాట్లాడు తున్నారని అన్నారు. దళితులకు సంబంధించిన 27 పథకాలు అడ్డగోలుగా జగన్ రద్దు చేశారని అన్నారు. విదేశీ విద్య పథకంకు డాక్టర్ అంబేద్కర్ విదేశీ విద్య అని చంద్రబాబు పేరుపెడితే జగన్ దీన్ని నాలుగేళ్లపాటు అటకెక్కించి చివరిదశలో జగన్మో హన్‌రెడ్డి విద్యా నిధి పథకం అని పేరు మార్చుకున్న ప్పుడు ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. దళితులకు మాత్రమే చెందాల్సిన సబ్ ప్లాన్ నిధులు రూ.45వేల కోట్లను అడ్డగోలుగా దారి మళ్లిస్తే ఎవరు మాట్లాడలేదని అన్నారు. ఐదేళ్ల పాటు అంబేద్కర్ రాజ్యాం గాన్ని నిట్టనిలువున తగుల బెట్టారని, అంబేద్కర్ ఆశయా లను తుంగలో తొక్కారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ ధాని అమరావతి ప్రాంతంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నిర్మిస్తే ఆ నిర్మాణం వద్ద విగ్రహం కింద మధ్యలో బోల్డ్ లెటర్స్‌లో అంబేద్కర్ పెద్ద పేరు ఉండాల్సి ఉండగా అంబేద్కర్ పేరును చివరన పెట్టి జగన్ పేరేమో పెద్దగా పెట్టుకున్నారని, దీంతో అంబేద్కర్ అభిమానులు బాధతో జగన్ పేరు తీసేశారని వ్యాఖ్యానించారు. దానికి తెలుగుదేశంకు, ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని అన్నారు. ఆ పని చేసిన వాళ్లెవరో తనకు తెలియదని, కాని వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు. స్మృతివనం నిర్మాణం కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి విగ్రహం, మ్యూజియం, స్మృతివనం ఏర్పాట్లు చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాలను కూడా ధ్వంసం చేశారని, స్మృతివనం ప్రాంతాన్ని పాడుబెట్టారని అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు చూసైనా వైసిపి నేతలు బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి సొంత రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ కంటే రాజశేఖర్ రెడ్డి గొప్పవాడిగా ప్రదర్శించే ప్రయత్నం చేశారని విమర్శించారు. స్మృతివనం విషయంలో చంద్రబాబు సరైన నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

సర్దార్ గౌతు లచ్చన్నకు ఘన నివాళి

గౌతు లచ్చన్న విగ్రహంకు నివాళులర్పిస్తున్న కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ మంత్రి సర్దార్ గౌతు లచ్చన్న చిర స్మరణీయులని ఎంఎల్ఎ కొండయ్య అన్నారు. గౌతు లచ్చన్న 115వ జయంతి సందర్భంగా స్థానిక గడియ స్తంభం సెంటర్లోని సర్దార్ లచ్చన్న విగ్రహంకు పూల మాల వేసి నివాళి అర్పించారు. తెలుగుదేశం నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్, బీసీ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు సూరగాని లక్ష్మి, పలువురు నాయకులతో కలసి నివాళి అర్పించారు. తాడిత, పీడిత ప్రజల అభ్యున్నతికి జీవిత కాలం కృషి చేసిన సర్దార్ గౌతు లచ్చన్న ఆదర్శమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, రైతు ఉద్యమ నాయకునిగా, సంఘ

గౌతు లచ్చన్నకు నివాళి అర్పిస్తున్న ఎంఎల్ఎ నరేంద్రవర్మ

సంస్కర్తగా, రాజకీయ నాయకుడిగా గౌతు లచ్చన్న జీవనం స్ఫూర్తిదాయకం అన్నారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల నేపథ్యంలో లచ్చన్న వంటి మహనీయుని తలుచుకుని ఆ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు.

బాపట్ల : సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా చీలు రోడ్డులోని లచ్చన్న విగ్రహానికి శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పూల మాల వేసి నివాళులర్పించారు. సర్దార్ గౌతు లచ్చన్న సేవలు, ఆయన రాజకీయ జీవితం భవిష్యత్తు తరాలకు ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో టిడిపి కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, గౌడ సంఘం నాయకులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : గౌడ సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నందు సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూల మాల వేసి శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. గౌడ సంఘం మండల అధ్యక్షులు అనగాని ఏడుకొండలు మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని వివరించారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వాకా శేషుబాబు, మండల సెక్రెటరీ ఆరేపల్లి సుబ్బారావు, ఎర్రగళ్ల సాంబయ్య, ఈడిగా కార్పొరేషన్ డైరెక్టర్ పడమటి శ్రీనివాసరావు, బొర్రా గాంధీ, వాకా శ్రీనివాసరావు, మోర్ల సత్యనారాయణ, వాకా వెంకట నారాయణ పాల్గొన్నారు.

గౌతు లచ్చన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కమిషనర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- జెండా వందనానికి పిలిచి అవమాన పరిచారన్న చైర్మన్
- ప్రొటోకాల్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన జంజనం శ్రీనివాసరావు

ప్రజాశక్తి - చీరాల

మున్సిపల్ కమిషనర్ చక్రవర్తిపై ఉన్నత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చైర్మన్ జంజనం శ్రీనివాసరావు కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణకు తనను ఆహ్వానించి, పట్టణ ప్రథమ పౌరుడైన నతో సంబంధం లేకుండా జెండా ఆవిష్కరణ చేసి తనను అవమానించారని అన్నారు. 2021 మార్చి 18న మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన తాను ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి పరిపాలన చేస్తున్నానని అన్నారు. ఇటీవల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంకు తొలిసారి హాజరైన ఎంఎల్ఎ ఎంఎం కొండయ్యను ఎంతో గౌరవంగా తానే వెళ్లి పూల బొకే ఇచ్చి సాదరంగా ఆహ్వానించానని అన్నారు. అలాంటి తనను అవమానించారని అన్నారు. తనతోపాటు

మాట్లాడుతున్న చైర్మన్ జంజనం శ్రీనివాసరావు

వైస్ చైర్మన్ ఇద్దరినీ ఎనిమిదిన్నర గంటలకు రావాలని ఆహ్వానించారని, తాము 8గంటల 23 నిముషాలకు ముందుగానే మున్సిపల్ కార్యాలయంకు చేరుకున్నట్లు తెలిపారు. అయితే అంతకు ముందే ఎంఎల్ఎ కొండయ్యతో కమిషనర్ జెండా వందనం చేయించి, జాతీయ గీతం పాడుతున్నారని అన్నారు. మున్సిపాలిటీలో లక్ష జనాభాకు ప్రథమ పౌరుడినైన తాను సమయానికి కంటే ముందుగా వచ్చిన సరే తనను అవమాన పర్చేలా తన ప్రమేయం లేకుండా ఆవిష్కరించారని అన్నారు. పారిశుద్ధ్య వాహనాన్ని కూడా ప్రారంభించారని అన్నారు. ఉద్దేశపూర్వకంగానే తనను ఆహ్వానించి అవమానపర్చారని ఆరోపించారు. ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరించి తనను, కౌన్సిలర్లను, కోఆప్షన్ సభ్యులను అవమానించిన కమిషనర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అత్యవసర కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంకు కౌన్సిలర్లతో కలిసి వెళ్లి ఫిర్యాదు చేశామన్నారు. తక్షణమే ఉన్నత అధికారులు విచారించి తమకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో వైస్ చైర్మన్‌లు బొనిగల జైసన్ బాబు, రామసుబ్బులు, కౌన్సిలర్లు ఎబినేజర్, తోకల అనీల్, బత్తుల అనీల్, గుంటూరు ప్రభాకరరావు, వైసీపీ నాయకులు యాతం మేరీబాబు, వాసిమళ్ళ వాసు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 7
శనివారం 17 ఆగస్టు 2024

పడిపోతున్న వ్యవసాయ భూముల ధరలు

- భూములు అమ్మే రైతులే గ్రామాల్లో ఎక్కువ
- ఆర్థికంగా బాగానే ఉన్న వ్యవసాయం భూములు కొనేవారు తక్కువ
- వసాయేతర భూములు, రియల్ ఎస్టేట్ భూములు కొనుగోలుకే మక్కువ
- గత కొన్ని ఏళ్ళుగా వ్యవసాయంలో వస్తున్న నష్టాలతోనే ఈ పరిస్థితి

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఉమ్మడి ప్రకాశం జిల్లాతో పాటు పలు జిల్లాల్లో వెనుక బడిన మెట్ట సాగు చేసే ప్రాంతాల్లో వ్యవసాయ భూముల ధరలు రోజురోజుకు దిగజారిపోతున్నాయి. గత మూడు నాలుగేళ్ల నుండి వ్యవసాయంలో వెంటాడుతున్న వరుస నష్టాలతో పాటు వ్యవసాయ సాగులో వచ్చిన మార్పులతో రైతులు భూములు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. పెట్టుబడులు పెరగటం తోపాటు పంటలుకు సరైన ధరలు లభించక అమ్ముకో లేకపోవడం, పకృతి వైపరీత్యాలు, పంటలు పండక పోవడం వంటి కారణాలు రైతులను వెంటాడుతున్నాయి. వివిధ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం సాగు చేసే రైతుల పరిస్థితి ఏటేటా దిగజారిపోతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో పాలకులు ఎవరైనప్పటికీ పేరుకు రైతులకు మేలు చేస్తున్నామని చెప్పటమే తప్ప క్షేత్రస్థాయిలో రైతులు పటిష్టంగా బలపడి, రైతు కుటుంబాలు అప్పులు పాలు కాకుండా జీవించేందుకు, ప్రభుత్వాలు చేస్తున్న కృషి నామ మాత్రంగానే ఉన్నాయి. పేరుకు మాత్రమే రైతే రాజు. సాయానికి పెద్ద పీట వేస్తున్నామని చెబుతున్నప్పటికీ అది వివిధ వర్గాలకు, ప్రైవేటు పెట్టుబడి దారులకు చేసే సాయంతో పోల్చుకుంటే తక్కువ. అమలవుతున్న వ్యవసాయ విధానాలతో రైతులు గట్టెక్కటం కష్టమేనని రైతాంగం వాపోతున్నారు. వ్యవసాయంలో స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తేనే వ్యవసాయం బతుకుతుంది. రైతులు ముందు రోజుల్లో వ్యవసాయం చేయగలుగుతారు.

పడిపోతున్న వ్యవసాయ భూముల ధరలు

వ్యవసాయ భూముల ధరలు రోజు రోజుకు తగ్గిపోతున్నాయి. గ్రామాల్లో రైతులు అప్పుల పాలై గత మూడేళ్లుగా భూములు అమ్ముకోటానికి ముందుకు వస్తున్నారు. అయితే కొనేవారు ముందుకు రావటం లేదు. కొంత మంది అక్కడక్కడ కొనుగోలు చేసిన వాటి ధరలు తక్కువగానే ఉంటున్నాయి. భూమి సారవంత%శీ%,ఆ ప్రాంతాన్ని బట్టి భూమి భౌగోళిక స్థితిని బట్టి, ఆయా గ్రామాల్లో ఎకరం రూ.8లక్షల నుంచి రూ.20లక్షలలోపే ధరలు పలుకుతున్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఇంకొల్లు, మార్టూరు, పర్చూరు, చినగంజాం, కారంచేడు, పంగులూరు, కోర్సపాడు, నాగులుప్పలపాడు వంటి మండలాల్లోని వివిధ గ్రామాల్లో మెట్ట వ్యవసాయ భూముల ధరలు తక్కువగానే ఉన్నాయి. అయితే ఆ మండలాల్లో రోడ్డు సైడు వ్యాపారానికి అనుకూలమైన, రియల్ ఎస్టేట్‌కు అవసరమైన భూముల ధరలు మాత్రం బాగానే ఉన్నాయి. వ్యవసాయం మెట్ట పంటలు సాగు చేసే భూముల ధరలే తక్కువగా ఉన్నాయి.

భూములు అమ్ముకోవటానికి ప్రధాన కారణం

గత కొన్నేళ్లుగా ఒకవైపు వ్యవసాయానికి పెట్టుబడులు పెరగటంతో పాటు మరోవైపు పకృతి విపత్తులతో పంటలు పండక పోవటం, మరోవైపు మిరప లాంటి పంటలకు తెగుళ్ల సోకి దిగుబడి రాకపోవడం, పండిన పంటలకు ధరలు లేకపోవడం వంటి కారణాలు వేరసి రైతులు అప్పులపాలయ్యారు. తమ అప్పులు తీర్చుకోవటానికి భూములు అమ్ముకునే తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది.

భూములు అమ్మే రైతులే ఎక్కువ! కొనేవారు తక్కువ!

గ్రామాల్లో రైతులు అప్పులు తీర్చుకోవటానికి, గౌరవంగా బతకటానికి భూములు అమ్మే వారే ఎక్కువగా ఉన్నారు. అయితే గ్రామాల్లో ఆర్థిక స్థితిగతులు బాగా ఉన్నప్పటికీ ప్రస్తుత పరిస్థితుల్లో భూములు కొనుగోలుకు ముందుకు రావటం లేదు. ఆర్థిక పరిస్థితులు బాగా ఉన్న కుటుంబాలు కూడా కుటుంబంలో ఉద్యోగాలు చేసి అధిక జీతం సంపాదించేవారు, విదేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో సాఫ్ట్వేర్ ఉద్యోగాలు, వ్యాపారాలు చేసి ఆర్థికంగా బలపడి గ్రామాల్లో తమ కుటుంబాల ద్వారా భూములు కొనుగోలు చేయాలనుకునే వారే ఎక్కువ. అయితే వారు కూడా ప్రస్తుతం మారిన వ్యవసాయ పరిస్థితుల్లో వ్యవసాయ భూములు కొనుగోలుకు మక్కువ చూపటం లేదు. పట్టణ ప్రాంతాల్లో కొనుగోలుకు అది ప్లాట్లు కొనుగోలు, అపార్ట్మెంట్లు కొనుగోలు చేసి పెట్టుబడులు పెడుతున్నారు. గతంలో తమకు ఆర్థికంగా పరిస్థితి బాగా లేనివారు తమ పరిస్థితి మెరుగుపడినాక కొంచెం భూమి కొనుక్కుంటే భూమిపై పెట్టుబడి పెట్టితే ఎక్కడికి పోదు. అది స్థిరాస్తిగా ఉంటుందని నమ్మకంతో ఎక్కువగా వ్యవసాయ భూములు కొనుగోలు చేసేవారు. అయితే ప్రస్తుతం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఈ తరం వారు పోతే రాబోయే తరంలో తమ పిల్లలు వ్యవసాయం చేసి గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఉండేవారు తక్కువని భూములు ఎక్కడ ఉన్న కౌలుకు ఇచ్చినా అవి పండే పరిస్థితి లేక, పెట్టుబడులు కూడా రాక దండగ అనే పరిస్థితి. కొన్ని ప్రాంతాల్లో భూములు కొంత మాగాణి సాగు కూడా చేయకుండా ఊరికనే వదిలేసిన సందర్భాలు ఉన్నాయని రైతులు అంటున్నారు. దీనికి తోడు గత రెండేళ్లుగా సాగు కూడా నీరు లేక అనుకూలంగా లేదు. 2023 ముందు ఒకవేళ మాగాణి పంట పండిన ఆ ధాన్యానికి గిట్టుబాటు ధరలు లేక నష్టాలు వచ్చిన సందర్భాలు ఉన్నాయి. దీనితో రైతులు మెట్ట భూమితో పాటు మాగాణి సాగుపై కూడా మక్కువ చూపటం లేదు. ఏది ఏమైనా గ్రామాల్లో వ్యవసాయం భూములు కొనుగోలుకు ముందుకు రావటం లేదు.

ఇంకొల్లు ప్రాంతంలో ధరలు తగ్గిన వ్యవసాయ భూమి

ముంచిన మూడు రాజధానుల నిర్ణయం

గత ప్రభుత్వంలో రాజధాని లేకపోవటం భూముల ధరల తగ్గుటాని కారణం. దీనికి తోడు గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధాని లేకుండా చేయటం, మూడు రాజుదానుల ప్రకటన చేయటంతో ఈ ప్రాంతాల్లో భూముల ధరలు తగ్గటానికి మరొక కారణంగా చెబుతున్నారు. గత టిడిపి ప్రభుత్వంలో అమరావతి రాజధాని ప్రకటించిన సమయంలో ఉమ్మడి ప్రకాశం, గుంటూరు అధికంగా ఇందుకు కారణం. రాజధాని ప్రాంత రైతులు ఎక్కువగా ఈ ప్రాంతాల్లో భూములు కొనుగోలు కోసం రాకపోకలు చేయడం. ఆర్థికంగా ఉద్యోగాలు చేస్తున్న ఆయా ప్రాంతాల్లోని స్వగ్రామస్తులు కూడా భూములు కొనుగోలుకు ఆ సమయాంలో ముందుకు వచ్చారు. అయితే ప్రస్తుతం అందుకు విరుద్ధంగా ఉంది. మళ్లీ రాజధాని అమరావతి అని టిడిపి ప్రభుత్వం ప్రకటించటం వల్ల, మళ్లీ వ్యవసాయ భూముల ధరలు ఆ రాజధాని ప్రభావంతో చిన్నచిన్నగా పుంజు కుంటాయన్న ఆశతో రైతులు ఉన్నారు. ఈపాటికే సమీప గ్రామాల్లో టిడిపి ప్రభుత్వం రావడానికి ముందు కొనుగోలు లావాదేవీలు బాగా ఆగిపోయినప్పటికీ టిడిపి ప్రభుత్వం మళ్లీ వచ్చి రాజధాని ప్రకటించిన తరువాత మళ్లీ ధరలు కొద్దిగా పుంజుకున్నట్టు ఆయా ప్రాంత రైతులు చెబుతున్నారు. ఈ ప్రభావంతో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో భవిష్యత్తులో కొంచెం ధరలు పెరగగవచ్చన్న ఆశతో రైతాంగం ఉన్నారు.

మంత్రి చేతులు మీదుగా బహుమతి అందుకున్న అమృత

చక్రాయపాలెం విద్యార్థినికి బహుమతి

ప్రజాశక్తి - అద్దంకి

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బాపట్ల ఎస్ఎంజి బాలికల ఉన్నత పాఠశాల్లో జీవ వైవిధ్యం అంశంపై నిర్వహించబడిన వకృత్వ పోటీల్లో మండలంలోని చక్రాయ పాలెం జెడ్పి ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని అద్దంకి అమృత ద్వితీయ స్థానంలో నిలిచింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ వెంకట మురళి చేతులు మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేశారు. విద్యార్థి అమృత, గైడ్ టీచర్ అమతి, పి జ్యోతి నిర్మలను హెచ్ఎం కెవి శ్రీనివాసరావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

దేశభక్తి గీతంకు నృత్యం చేస్తున్న విద్యార్థులు

అలరించిన చిన్నారుల నృత్యం

ప్రజాశక్తి - చీరాల

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక పేరాల గాంధీ నగర్లోని ఏకలవ్య ట్యూషన్ సెంటర్ విద్యార్థులు ప్రదర్శించిన నృత్య, కళా రూపాలు ప్రజలను ఆకట్టు కున్నాయి. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ లక్ష్యాలను వివరించారు. మహనీయుల త్యాగాలను కొనియాడారు. స్వాతంత్ర్యోద్యమ ఫలాలు పేద ప్రజలు అందిపుచు కొనేందుకు చైతన్యంతో కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ట్యూషన్ టీచర్ నూకతోటి సుజిత, సిఐటియు అధ్యక్షులు ఎన్ బాబురావు, కార్యదర్శి ఎం వసంతరావు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి రేఖా ఎలిజబెత్, జెవివి రాష్ట్ర కార్యదర్శి కుర్రా రామారావు, యుటిఎఫ్ నాయకులు ఎస్‌కె జానీబాషా, ఎన్ రాజేష్, అంగన్‌వాడీ యునియన్ నాయకులు సంధ్యా, లతా, సులోచన పాల్గొన్నారు.

కాలువల్లో మురుగుపూడిక ఎత్తకుండా వదిలేసిన దృశ్యం

కాలువల్లో పూడికతో దుర్గంధం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మురుగునీటి కాలువలు పూడిక తీశారు. అయితే తీసిన పూడికను అట్లాగే వదిలి వేస్తున్నారు. ప్రధాన రహదారుల్లో మూడు నెలలకు, ఆరు నెలలకు పూడికలు తీస్తూ ఉంటారు. అయితే తీసిన పూడికలు రోడ్లమీద వదిలేయడంతో వర్షాలకు తిరిగి డ్రైనేజీలోకి కొట్టుకుపోతుంది. రహదారులపై రోజుల తరబడి మురుగు, పూడిక ఉండడంతో దుర్వాసనతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. రహదారులు సైతం చిన్నవి కావడంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. వర్షం వచ్చినప్పుడు పూడిక తీసిన మట్టి దుర్గంధం వెద జల్లుతుంది. పంచాయతీ అధికారులు, సిబ్బంది పారిశుద్ధ్య నిర్వహణను సక్రమంగా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు కేన్సర్ నిర్ధారణ ఉచిత పరీక్షా శిబిరం

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక పావులూరు రోడ్డులోని రోటరీ భవనం నందు నేడు బసవతారకం ఇండో – అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ రీఛర్చ్ ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ నిర్ధారణ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కరి వారి వెల్ఫేర్ సంఘం ప్రతినిధి కరి రమేష్‌బాబు తెలిపారు. బసవ తారకం, రామారావు మెమోరియల్ క్యాన్సర్ ఫౌండేషన్ వైద్యులు వచ్చి వివిధ రకాల క్యాన్సర్ లక్షణాలు ఉన్న వారిని అత్యాధునిక పరికరాలతో ఉన్న మొబైల్ వైద్య వాహనంలో అవసరమైన వారికి వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు. రొమ్ములకు మనోగ్రఫీ, గర్భాశయంకు స్కానింగ్, పాప్స్మియర్, ఊపిరితిత్తులకు ఎక్రే లాంటి పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. తెలుపు రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ ఉండి వ్యాధి నిర్ధారణైన వారికి హైదరాబాద్ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ నందు చికిత్స పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఈ నెల 17న మధ్యాహ్నం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖర్ తెలిపారు. ఎంపీపీ దీవి లలిత కుమారి అధ్యక్షతన జరిగే సమావేశానికి జడ్పిటిసి, వైస్ ఎంపీపీలను, ఎంపీటీసీ, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు హాజరు కావాలని కోరారు.

పెరిగిన శనగల ధరలతో రైతులకు ఉపశమనం

ప్రజాశక్తి - ఇంకొల్లు

గత ఏడాది వివిధ కారణాలతో శనగల దిగుబడి తగ్గినప్పటికీ శనగలు నిల్వచేసిన వ్యాపారులు, రైతులకు ప్రస్తుతం పెరిగిన ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. హైబ్రిడ్ రకమైన కార్డు, ఫులే లాంటి చల్ల చనగల ధర క్వింటాలు రూ.10వేలు పలుకుతున్నాయి. బోల్డు రూ.12 వేలకుపైన ఉన్నాయి. జెజె లెవెన్ ఎర్ర సెనగల ధర రూ.7200 వరకు ప్రస్తుతం ఉంది. గత ఏడాది ఎక్కువ మంది రైతులు సాగు చేసిన సెనగ పంట కు అకాల వర్షం దెబ్బ తగిలింది. దీంతో ముదురు సెనగ సాగు చేసిన రైతులకు కలుపు బెడద వెంటాడింది. ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.12వేల వరకు కలుపు కూలు అయ్యాయి. అవి దిగుబడులు చేసిన ముదురు పంట సాగులో సగం మందికి ఎకరాకు 6నుంచి పది క్వింటాలు కాగా మిగిలిన రైతులకు 4క్వింటాల్లోపే వచ్చింది. వర్షాలు ఆగిపోయిన అనంతరం లేత సెనగ సాగు చేసిన రైతులకు ఎక్కువ మందికి పెట్టా, కుంకుమ తెగులు సోకి ఎగరాకు 2నుంచి ఐదు క్వింటాళ్లలోపే దిగుబడులు వచ్చాయి. ముదురు, లేత సెనగలు మనుషుల కూలీ పీకుడు, నూర్పుడి ఖర్చు ఎక్కువ అవుతుందని హార్వేస్టర్ ద్వారా నూర్పుడి చేశారు. హార్వేస్టర్ ద్వారా నూర్పిడి చేయటం వలన శనగ గింజలతో పాటు మట్టి కూడా చర్చుకు వచ్చింది. దీంతో శనగలు మట్టి వేరు కావటానికి రిస్టోన్ మిషన్ వేయటం తప్పని సరైంది. అందుకు క్వింటాకు రూ.120 అదనంగా బాడుగ చార్జీలు అయ్యాయి. శనగ పంట నూర్పిళ్లు అయిన వెంటనే అమ్మకాలు చేసిన రైతులు తగ్గిన దిగుబడులు, అప్పటి ధరలతో నష్టపోయారు. అప్పట్లో ఎర్రశెనగలు రూ.5600, చల్లా సెనగలు రూ.8వేల నుంచి రూ.8500 లోపు పలికింది. దాదాపు సగం మంది రైతులు తెల్ల శనగలు అమ్మారు. ప్రస్తుతం పెరిగిన ధరలతో శనగలు నిలవచేసిన రైతులు, వ్యాపారులు ఆశాజనకంగా ఉందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దిగుబడి తగ్గిన రైతులకు ఈ ధరతో కొంచెం ఊరట కలుగుతుందని, నష్టం కొంచెం తగ్గుతుందని అంటున్నారు.

ల్యాబ్ టెక్నీషియన్ శివాజీకి సత్కారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు పిహెచ్‌సి ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న బడుగు శివాజీ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఎల్‌టిగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా శుక్రవారం వైద్యశాల్లో అభినందన సభ నిర్వహించారు. సభలో శివాజీని ఎంపీపీ డివి లలితకుమారి, జడ్పిటిసిటీ ఉదయ్ భాస్కరి, డాక్టర్ సిహెచ్ రామలక్ష్మీ శాలువతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో మల్లేశ్వరరావు, బాలాజీ పాల్గొన్నారు.

శివాజీని సత్కరిస్తున్న ఎంపీపీ, జడ్పిటిసి

చట్టప్రకారమా..కక్ష సాధింపా.?

- అక్రమ కట్టడాల కూల్చివేతకు రంగం సిద్ధం..!
- కూల్చివేతను అడ్డుకున్న వైసిపి నేతలు..
- మార్కాపురంలో నెలకొన్న ఉద్రిక్తత

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో అక్రమ కట్టడాలు... అనుమతికి మించిన కట్టడాల కూల్చివేతకు మున్సిపల్ అధికారులు రంగం సిద్ధం చేశారు. ఇది చట్ట ప్రకారమా... అధికార పార్టీ నేతల ఒత్తిడితో కక్ష సాధింపా అనేది చర్చనీయాంశమైంది.!

మార్కాపురం మున్సిపాలిటీలో అక్రమ కట్టడాలు... అనుమతికి మించిన కట్టడాలు అనేకం ఉన్నాయి. ప్రధాన రాజకీయ పార్టీలైన టిడిపి-వైసిపి నేతలకు చెందినవే ఉన్నాయి. అక్రమంగా నిర్మించిన భవనాలు వందల్లో ఉన్నాయంటే అతిశయోక్తి లేదు. వాటన్నింటినీ వదిలిపెట్టి కేవలం కాలేజి రోడ్డులో నిర్మించిన ఐదు భవనాలపై మాత్రమే అధికారులు గురిపెట్టడం విమర్శలకు తావిస్తోంది. ప్రతి అక్రమంపై కొరడా ఝులిపించాలి కదా అని ప్రజల నుంచి ప్రశ్నల వర్షం కురుస్తోంది.

ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి తరపున పనిచేసిన ఐదుగురు భవనాలు మాత్రమే కూల్చివేత చర్యల్లో ఉన్నాయి. ఆయా భవనాల యజమానులకు నోటీసులు జారీ చేశారు. వారు అనుమతి

అధికారులతో మాట్లాడుతున్న అన్నా రాంబాబు

పొందినది జి ప్లస్ 2 కాగా... జి ప్లస్ 4గా నిర్మించారు. వీటిలో కొన్ని భవనాలు వ్యాపారాలు సాగిస్తున్నాయి. మూడు భవనాలు మాత్రం నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయి. తాజాగా శుక్రవారం నాడు కాలేజి రోడ్డులో తాటిపర్తి అశోక్‌కు చెందిన ఐదు అంతస్తుల భవనం కూల్చివేతకు మున్సిపల్ కమిషనర్ ఇ.కిరణ్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కె.శ్రీనివాసులు తమ సిబ్బందితో సమాయత్తమయ్యారు. పోలీసు బలగాలను కూల్చివేయాలనుకున్న భవనం ఉద్ద బందోబస్తుగా ఉంచారు. ఈ విషయం వైసిపి క్యాడర్‌కు తెలియడంతో మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబుతో పాటు వైసిపి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే భవన యజమానితో మున్సిపల్ అధికారులు వాదోపవాదాల్లో ఉన్నారు. కూల్చివేతకు అవసరమైన డ్రిల్లింగ్ మిషన్‌లు, ఇతర సామగ్రి అందుబాటులో ఉంచారు. అక్కడకు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు కూడా అధికారులతో మాట్లాడారు. ఇదే కాదు... మిగిలిన అక్రమాలను తొలగించాలని కోరారు. కక్ష పూరితంగా ఇలాంటి చర్యలు చేపడితే మాత్రం ఊరుకోబోమని హెచ్చరించారు. అధికారులు చట్ట ప్రకారం వెళ్లాలని, మార్కాపురం మున్సిపాలిటీలో అక్రమ కట్టడాలన్నీ తొలగించాలని వాదనకు దిగారు. దీంతో వైసిపి క్యాడర్ కూడా గట్టిగా నిలబడటంతో అధికారులు వెనుదిరగక తప్పలేదు. కూల్చివేయాలనుకున్న సమయంలో అక్కడ జరుగుతున్న ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఒక్కసారిగా పోలీసులు హడావుడిగా బందోబస్తు రావడం... ఇంతలో ఓ వర్గం జనం గుమికూడటంతో ఏమి జరుగుతుందోనని కొంత భయానక పరిస్థితి నెలకొంది.

అన్నా క్యాంటీన్‌కు రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రూ.లక్ష విరాళం అందజేస్తున్న రమణారెడ్డి

అన్నా క్యాంటీన్ల నిర్వహణకు శ్రీ సరస్వతి విద్యా సంస్థల అధినేత ఏవి రమణారెడ్డి లక్ష రూపాయల విరాళం ఇచ్చారు. ఇందుకు సంబంధించిన చెక్కును రాష్ట్ర సాంఘిక సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధులు, సచివాలయాలు, గ్రామ వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డిబివి స్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావుకి అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుండి పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు ప్రారంభమయ్యాయి. ఒంగోలు నగరంలో నాలుగు ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, కలెక్టర్ ఏ. తమీమ్‌అన్సారీయా ప్రారంభించారు. ఒంగోలు నగరంలోని స్థానిక కర్నూల్‌రోడ్‌లోని అన్న క్యాంటీన్ ప్రారంభ సందర్భంగా సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ ఎవి.రమణారెడ్డి లక్ష రూపాయలు విరాళాన్ని మంత్రి స్వామి, ఎమ్మెల్యే జనార్ధన్‌కి అందజేశారు. సీఎం చంద్రబాబు పిలుపుమేరకు అన్న క్యాంటీన్ నిర్వహణ కోసం విరాళం ఇచ్చిన ఏవి రమణారెడ్డిని మంత్రి డిబివి స్వామితో పాటు ఎమ్మెల్యేలు అభినందించారు.

కెరీర్ చార్ట్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పదోతరగతి, ఇంటర్మీయట్ తరువాత చదవాల్సిన కోర్సులపై అవగాహన కల్పించటానికి సమగ్ర శిక్ష, రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన కెరీర్ చార్ట్‌ను కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో కెరీర్ చార్ట్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి, ఇంటర్మీడియట్ తరువాత ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయి, చదవవలసిన కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కెరీర్ చార్ట్‌ను రూపొందించారన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి డి.సుభద్ర, రోటరీ క్లబ్ రీజనల్ చైర్మన్ బి.లక్ష్మీనారాయణ, ప్రెసిడెంట్ యం.మురళీకృష్ణ, సెక్రటరీ సురేంద్రబాబు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు వేగవంతం చేయండి

- జల్ జీవన్ మిషన్‌లో రోజువారీ లక్ష్యాలు
- అధికారులకు కలెక్టర్

తమీమ్ అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో జల్ జీవన మిషన్ పథకం ద్వారా చేపట్టి పెండింగ్‌లోని పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని మీకోసం సమావేశ మందిరంలో శుక్రవారం జలజీవన్ మిషన్ పథకంలో చేపట్టిన పనుల పురోగతిపై మండలాల వారీగా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో ఆమె సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జల్ జీవన్ మిషన్ పథకంలో చేపట్టిన పనులు పెండింగ్‌లో ఉంటే త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రూ.654.67 కోట్లతో 2424 పనులు ప్రతిపాదించగా, 1721 పనులు మంజూరు అయ్యాయన్నారు. ఇప్పటివరకు 1304 పనులు పూర్తి అయ్యాయని, మరో 185 పనులు పురోగతిలో ఉన్నాయని, 232 పనులు ఇంకా ప్రారంభం కాలేదని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ షేక్ మర్ధన్ ఆలీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మర్ధన్ ఆలీ, ఈఈలు పాల్గొన్నారు.

ఉపాధి హామీపై సమన్వయంతో పనిచేయండి

అధికారులకు కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉపాధి హామీ చట్టంలో క్లస్టర్ల వారీగా చేపట్టే పనులలో కూలీలకు అనుగుణంగా తగిన ప్రణాళికను సిద్ధం చేసుకొని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మీకోసం సమావేశ మందిరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలులో భాగంగా సంబంధిత శాఖల అధికారులు, ఎంపిడిఒలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలన్నారు. అందులో భాగంగా నిర్దేశించిన సిఆర్‌డి యాక్షన్ ప్లాన్, 100 రోజులు జిల్లా స్థాయి ప్రణాళిక, 365 రోజుల జిల్లా స్థాయి ప్రణాలిక, లేబర్ బడ్జెట్ లక్ష్య సాధన, గ్రామ స్థాయిలో వివిధ అభివద్ధి పనులకు సంబంధించి కొత్త పనులను గుర్తించడం, హార్టికల్చర్ ప్లాంటేషన్, కమ్యూనిటి ప్లాంటేషన్ చేయాలన్నారు. హౌసింగ్ 90 రోజులు, ఉపాధి హామీ పథకంలో 3 సంవత్సరాల ప్లాంటేషన్ నిర్వహణ ను క్లోజ్ చేయడం, ఫీల్డ్ అసిస్టెంట్స్ నియామకం ప్రక్రియ, క్యాటిల్ షేడ్స్, వాటర్ షేడ్స్ నిర్మాణాలు తదితర పనులకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హార్టికల్చర్ ప్లాంటేషన్‌లో భాగంగా ఫిట్టింగ్, మొక్కలు నాటే పనులపై జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో కూలీల మొబిలైజేషన్, 100 రోజుల పని దినాల కల్పనపై ఏపిడిలు, ఏపిఓల ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంలో ఇంటి నిర్మాణ పనులకు కూడా ఉపాధి కూలీలను వినియోగించుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఉపాధి పనులు కల్పించేందుకు ఎక్కువ అవకాశం ఉన్న పనులపై దష్టి సారించాలని, ఉపాధి కూలీలకు వంద రోజుల పని దినాలను పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డ్వామా పిడి బి.అర్జున్ రావు, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె. బేబీరాణి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మర్దన్ ఆలీ, హౌసింగ్ పీడీ ఈమని పేరయ్య, ఎపిఎంఐపి పీడీ పివి రమణ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వై. గోపి చంద్, జిల్లాలోని ఎంపిడిఒలు, ఎపిడిలు, ఏపిఒలు పాల్గొన్నారు.